

స్టేషన్‌ఘన్‌పూర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

### కడియం శ్రీహరి అక్రమాలకు

# దేవునూరు భూములే సాక్ష్యాలు

**స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**

స్టేషన్‌ఘన్‌పూర్/ చిల్పూరు, ఏప్రిల్ 12: నీతి, నిజాయితీకి నిదర్శనమని చెప్పుకొనే ఎమ్మెల్యే కడియం శ్రీహరి అక్రమాలకు దేవునూరు భూములే సాక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వాల్‌పోస్టర్‌ను శనివారం ఆయన స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, చిల్పూరు మండలం లింగంపల్లిలో ఆవిష్కరించా రు. రాజయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు నియోజకవర్గం నుంచి 30 వేలకు పైగా ప్రజలను తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అటవీ భూములు, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎలాంటి హక్కు లేకున్నా రూ.10 వేల కోట్లకు 400 ఎకరాల భూములను కుదవపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. 'నేను సీఎం కంటే సీనియర్ నాయకుడిని.., ఆయన కంటే నేనేం తక్కవ కాదంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు అటవీ భూములను కబ్జా చేస్తున్నాడని రాజయ్య విమర్శించారు. రెండు కిలోమీటర్ల మేర భూముల్లో రోడ్డు వేశారని, 3,950 ఎకరాలపై కడియం కన్ను పడిందన్నారు. దేవునూరులో కడియం తాత, ముత్తాతలు సంపాదించిన ఆస్తులు లేవని, అక్కడ 28 ఎకరాల భూమి తన బినామీల పేర ఉందని, ఇందుకు సంబంధించిన ఫొటోలు తన వద్ద ఉన్నాయన్నారు. నారాయణగిరిలో 43 ఎకరాలు కబ్జా చేయడానికి తన అల్లుడితో పలుమార్లు అక్కడి గ్రామస్తులతో మంతనాలు జరిపి బినామీల పేరుతో కబ్జా చేయాలని చూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ సర్పంచ్ సురేశ్, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కు మార్, జఫర్‌గఢ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లాకావత్ చిరంజీవి, చిల్పూరు మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కేసిరెడ్డి మనోజ్ రెడ్డి, లింగంపల్లి గ్రామ అధ్యక్షుడు రచ్చ రవీందర్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు రంగు హరీశ్, బత్తుల రాజన్‌బాబు, మాజీ సర్పంచ్ తోకల దివాకర్ రెడ్డి, మాటూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఈవో వెంకట్‌రెడ్డి

## గంగాపూర్‌లో ముందస్తు 'బడిబాట'

బచ్చన్నపేట, ఏప్రిల్ 12 : విద్యాశాఖ ఆధ్వర్యంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని శనివారం మండలంలోని గంగాపూర్‌లో నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి సర్కారు పాఠశాలలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు కన్నా దీటుగా సర్కార్ పాఠశాలల్లో మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించామన్నారు. బడిఈడు పిల్లలను విధిగా పాఠశాలలో చేర్పించాలని ఆయన సూచించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**కావలెను**

jobs Apply Now!

★హన్మకొండ చౌరస్తాలోని మందుల షాప్ లో పని చేయుటకు సేల్స్‌మెన్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను EXP 2 సం|| అనుభవం కలవారికి ప్రాధాన్యత సెల్. 8008682125,జీవన్‌లాల్ & సన్స్ మెడికల్ స్టోర్స్ మెయిన్ రోడ్ చౌరస్తా హన్మకొండ.
NTW-000

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

**WANTED TEACHERS**

★Wanted Male & Female Teachers for Nursery to 10th for all Subjects, Handsume Salary for Fluent English PET, Warden, Cook, Watchman also Wanted Elohim School. 7702026999, 9390112329
NTW-000

**PLOT FOR SALE**



★Jangaon DTCP Open Plots Reasonable Price, Clear Title, Prime Location by: SSVPD'S. 7382126789.
NT-329249

**PLOT FOR SALE**

★ గేటెడ్ కమ్యూనిటి ప్లాట్లు మచ్చాపూర్ బస్టాండు ప్రక్కన అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. టెక్స్‌టైల్ పార్కుకు 10 ని||ల జర్నీ. సెల్: 7702026999, 9390112329
NTW-000

**PLOT FOR SALE**

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565




నర్మెటలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తరిగొప్పులలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి, నాయకులు

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలిరావాలి
- సమావేశాల్లో పార్టీ నేతల పిలుపు

దేవరుప్పుల, ఏప్రిల్ 12 : ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలివెళ్లాలని పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎప్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ దేవరుప్పుల నుంచి బీఆర్ఎస్ శ్రేణులతో పాటు మహిళలు, రైతులు, యువత భారీగా తరలివెళ్లాలని కోరారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఎన్నో హామీలిచ్చి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ నెల 14న మండల స్థాయిలో నిర్వహించే సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతారని తెలిపారు. దీనికి మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశ్, కారుపోతుల భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు జోగు సోమనర్సయ్య, ఐలమల్లు, గోలి చిన ఉప్పల్‌రెడ్డి, తోటకూరి కిష్టయ్య, ఆలకుంట్ల యాదగిరి, బొందుగుల యాకన్న, బబ్బూరి యాదగిరి, గోలి రాంరెడ్డి, లింగాల సత్తయ్య, రెడ్డిరాజుల భిక్షపతి, కొండయ్య, రమేశ్, వెంకన్న, నడిదె రాజిరెడ్డి, లెక్కల ఇంద్రసేనారెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పులలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత తీగల దయాకర్

**నర్మెటలో..**

నర్మెట : బీఆర్ఎస్ వైపు తెలంగాణ ప్రజలు చూస్తున్నారని పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ అన్నారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహించనున్న నేపథ్యంలో సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సురేశ్ మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే సాగు తాగు నీరు అందించామని, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ 16 నెలల పాలనలో అమలుచేయలేదన్నారు. 27 జరిగే రజతోత్సవ సభకు గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నర్మెట తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, ఆమెడపు కమలాకర్‌రెడ్డి, ఎండీ గౌస్, నీరేటి సుధాకర్, కంతి రాజలింగం, మంకెన ఆగిరెడ్డి, పిట్టల రాజు, ప్రజ్ఞపురం అంజయ్య, నక్కల రవి, చేర్యాల సత్యనారాయణ, ముక్కెర రామస్వామి, మహేశ్వరం రాధాకృష్ణ, గడపురం శశిరత్, బెడుదం సుధాకర్, కొన్నె చంద్రయ్య, శనిగరం నరేశ్, ముక్కెర మహేందర్, కన్నెబోయిన అంజయ్య, ఆమెడపు కిరణ్, మేకల రాజు, కొన్నె కనుకయ్య, మారబోయిన కర్ణాకర్, నక్కల సిద్ధులు, నిమ్మకంటి అంజయ్య, బత్తుల లక్ష్మీనారాయణ, బండి సాయిలు, ప్రజ్ఞపురం శ్రీకాంత్, పొలుసాని రాజు, చింతల కృష్ణ, మంజ్య తదితరులు పాల్గొన్నారు.

**తరిగొప్పులలో..**

తరిగొప్పుల : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మండలం నుంచి వేలాదిగా తరలివెళ్లాలని పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి కోరారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే రైతులకు మేలు జరిగిందన్నారు. సాగునీటి విషయంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చిలివేరు లింగం, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, మాజీ సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, సిద్దిని మహిపాల్, చేర్యాల మార్కెట్ మాజీ డైరెక్టర్ వంగ రామరాజు, నాయకులు చెన్నూరి సంజీవ, భూక్యా జూంలాల్ నాయక్, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, తుపాకుల సత్తయ్య, సాయిల్ల రాజు, కుమ్మరి కిష్టయ్య, నేతుల కిష్టయ్య, అల్లిబిల్లి మహేందర్, పాండ్యాల రాజు, కొమురయ్య, కొండ కుమార్ పాల్గొన్నారు.



బచ్చన్నపేట మండలం ఇటుకాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న బాబలక్ష్మి



లింగాలఘనపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రాసన చేస్తున్న టీచర్లు

## అంగన్‌వాడీ కేంద్రాలతో చిన్నారులకు పౌష్టికాహారం

బచ్చన్నపేట, ఏప్రిల్ 12 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నామని అంగన్‌వాడీ టీచర్ బాబలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఇటికాలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం, పోషణ్ ట్రాకర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాబలక్ష్మి మాట్లాడుతూ చిరు ధాన్యాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పుట్టిన బిడ్డ కు వెయ్యి రోజుల వ్యవధిలో ఆరోగ్యఅభివృద్ధికి పునాది వేయాలన్నారు. గర్భిణులు సకాలంలో పౌష్టికాహారం తీసుకుంటేనే పుట్టబోయే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జన్మిస్తారని వెల్లడించారు. రెండేళ్ల కంటే తక్కువగా ఉన్న పిల్లల పెరుగుదలకు తీసుకోవాల్సిన అంశాలపై వారికి వివరించామన్నారు. కార్యక్రమంలో తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

**లింగాలఘనపురంలో..**

లింగాలఘనపురం : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ పుట్టిన చిన్నారులకు ఆరు నెలలలోపు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరమైనవన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారం బిడ్డల ఎదుగుదలకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. ఆరు నెలల తరువాత పిల్లలకు అన్నప్రాసన చేపట్టాలన్నారు. కార్యక్రమాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల ప్రాముఖ్యత ప్రజలకు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కస్తూరి సావిత్రి, నీలం ఇందిర, ఓడపెల్లి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న సూర్యప్రకాశ్

### బాల్య వివాహాన్ని

## అడ్డుకున్న అధికారులు

దేవరుప్పుల, ఏప్రిల్ 12: మండలంలోని దోనెబండ తండాలో ఆదివారం ఏర్పాటు చేసిన బాల్య వివాహాన్ని జిల్లా బాలల పరిరక్షణ శాఖ అధికారి సూర్యప్రకాశ్ అడ్డుకున్నారు. బాల్య వివాహం జరుగుతుందనే సమాచారం శనివారం ఆయన తెలియడంతో వెంటనే బాలిక ఇంటికి వెళ్లారు. బాలిక తల్లిదండ్రులకు నచ్చజెప్పి బాల్య వివాహాన్ని నిలిపివేశారు. బాలికను చైల్డ్‌వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. అనంతరం బాలికతో పాటు బాలుడి తల్లింద్రులకు, గ్రామస్తులకు బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినా, ఇందుకు సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూర్యప్రకాశ్ హెచ్చరించారు.

### నేడు అంబేద్కర్ జ్ఞాన యాత్ర

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 12 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాన యాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. దళిత, గిరిజన ప్రజా సంఘాలతోపాటు ప్రజలంతా పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొనాలని డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు పిలుపునిచ్చారు. ఈ మే రకు శనివారం ప్రచార కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవా ల కమిటీ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్, అధ్యక్షుడు వెంకటస్వామి, పరశురామ్, మల్లిగారి రాజు, ధనలక్ష్మి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జనగామలో ఘనంగా బహుజన కవి సమ్మేళనం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 12 : అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ, సాదిక్ అలీ ఫౌండేషన్ సంయుక్తంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు అనే అంశంపై బహుజన కవి సమ్మేళనం నిర్వహించారు. కవి సమ్మేళనానికి సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హైకోర్టు అడ్వకేట్ సాదిక్ అలీ, విశిష్ట అతిథిగా డాక్టర్ ప్రీతి దయాళ్ హాజరయ్యారు. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే చిత్రపటానికి కవులు, కవయిత్రులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బహుజన కవి సమ్మే ళనాన్ని జీ కృష్ణ, పెట్లోజు సోమే శ్వరాచారి, సాంబరాజు యాదగిరి, అయిలా సోమ నర్సింహచారి అధ్యక్షులుగా నిర్వహించారు. తమ కవితలు, పాటలతో అంబేద్కర్‌ను కీర్తించారు. ముఖ్య అతిథి సాదిక్ అలీ మాట్లాడుతూ మ హనీయుడు అంబేద్కర్ అందరి వారని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కవితా గానం చేసిన కవులను ఘనంగా సన్మానిస్తూ 'పే బ్యాక్ టు ద సొసైటీ'లో భాగంగా దాతల సాయంతో అంబేద్కర్ జీవిత చరిత్ర, గులాంగిరి పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కవులు లగిశెట్టి ప్రభాకర్, కొలిపాక బాలయ్య, పానుగంటి రామమూర్తి, మసురం రాజేంద్ర ప్రసాద్, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్, తాళ్లపల్లి లక్ష్మణ్, చిలుమోజు సాయి కిరణ్, రేణుకుంట్ల మురళి, అంకాల సోమయ్య, ఏలె సరిత, దిగోజు శ్రీలక్ష్మి, రేగోటి ఉషారాణి, రంగరాజు ప్రసాద్, గుండె కనకయ్య, నిమ్మ రాంరెడ్డి, గూటం రమేశ్, నిమ్మ జయపాల్‌రెడ్డి, మామిండ్ల అంజయ్య, తొలుపునూరి రామచంద్రం, మహ్మద్ అఫ్జల్, మారోజు రాజేశ్వర్, జోగు సుదర్శన్, కన్నారపు పరశురాములు, రాగల్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



కవి సమ్మేళనంలో కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు

# రైతుల మేలుకోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

లింగాలఘనపురం, ఏప్రిల్ 12 : రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని సిరిపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కడియం మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2320, బీ గ్రేడుకు రూ.2300 చొప్పున చెల్లిస్తుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామన్నారు. అశ్వరాయపల్లి రిజర్వాయర్ కుడి కాలువద్వారా లింగాలఘనపురం మండలంలోని ప్రతి ఎకరాకు సాగు నీటిని అందిస్తామన్నారు. జనగామ నుంచి కళ్లెం ద్వారా జీడికల్ వరకూ ఉన్న బీటీ రోడ్డును జూన్ నెలవరకు పూర్తి చేయిస్తానన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు నీలం మోహన్ పాల్గొన్నారు.

**బచ్చన్నపేటలో..**

బచ్చన్నపేట : రైతులకు సౌకర్యం కోసమే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని డీసీవో రాజేందర్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. శనివారం మండలంలోని ఇటికాలపల్లి, రామచంద్రాపూర్, కొన్నె గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. దళారులకు ధాన్యం అమ్మకుండా నేరుగా కేంద్రాలకే తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, పీఏసీఎస్ వైస్‌చైర్‌పర్సన్‌లు మద్దికుంట రాధ, సీఈవో కాశ బాలస్వామి , డైరెక్టర్లు సిద్దులు, రాములు, ప్రభాకర్, నాయకులు వెంకట్‌రెడ్డి, ఆగయ్య, శ్రీనివాస్,పాల్గొన్నారు.



సిరిపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అధికారులు

**జనగామ రూరల్‌లో..**

జనగామ రూరల్ : మండలంలోని మరిగడిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తొందరపడి తాము పండించిన ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. మద్దతు ధరతో పాటు బోనస్ పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. ఈ కార్యక్ర భద్రునాయక్, మల్లారెడ్డి, అధికారులు భాస్క ర్‌రెడ్డి, సురేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, సాంబరాజు, శివయ్య, పలు పార్టీల నాయకులు కూరాకుల ఐలయ్య, చామకూరి చింజీవి, సురేశ్, పరుశరాములు,కమలాకర్, అశోక్, శివగణేశ్, దశరథ, మల్లేశ్, సాంబరాజు, సంపత్, శ్రీకాంత్, ఈశ్వర్, నరసింహ పాల్గొన్నారు.



మరిగడిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్‌యాదవ్



జనగామలో నిర్వహించిన వీర హనుమాన్ శోభాయాత్రలో భక్తులు

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 12 : వీర హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో హిందూ వాహిని, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులతో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ ఏరియా నుంచి ఆర్టీసీ చౌరస్తా వరకు కొనసాగించారు. హనుమాన్ ప్రతిమలతో సాగిన యాత్రకు భక్తులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండేరి చేతన్ నితిన్ పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, హిందూ సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**లింగాలఘనపురంలో..**

లింగాలఘనపురం : మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ భక్తులు శనివారం బైక్‌లతో శోభాయాత్ర చేపట్టారు. మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో మహేశ్వరం వెంకటేశ్వర్లు, కాసోజు సత్యం, హరీశ్, లింగాల అనిల్, ప్యాట నరేశ్, రేగు కుమార్, గట్టగల్ల శ్రీను పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూరు, ఏప్రిల్ 12 : షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య తెలిపారు. శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఇనుగాల యుగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఫిజికల్ డైరెక్టర్లు ఎన్ సాంబన్న, దేవ్‌సింగ్, రాజిరెడ్డి, చుక్కమ్మ, ప్రధాన కార్యదర్శిగా అన్నెపు కుమార్, సహాయ కార్యదర్శులుగా జే రాజు, జీ చందర్, సీహెచ్ సాంబరాజు, కే అశోక్, ఉదయ్‌కిరణ్, కోశాధికారిగా చింతకింది సుధాకర్, ఎక్సిక్యూటివ్ మెంబర్లుగా నరేశ్, అరవింద్, దిలిప్, రమేశ్, మధుసూదన్, ఎన్. చందర్, బీ రాజు, పీ మధు, బీ రమేశ్, టీ మహేశ్‌ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. షూటింగ్ బాల్ గేమ్‌ను జిల్లాలో మొదటి స్థానంలో తీసుకొచ్చేందుకు సమావేశంలో చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి

## మతతత్వ శక్తులను వ్యతిరేకించాలి : సీపీఐ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 12 : మతతత్వ శక్తులు కలిగిన రాజకీయ పార్టీలను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో క్రియాశీల కార్యకర్తల సమావేశం జరిగింది. రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ పేదలపై వంట గ్యాస్, నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి భారాలు మోపిందని విమర్శించారు. అదానీ, అంబానీలు చెప్పిందే చట్టంగా దేశంలో పాలన నడిపిస్తుందని తెలిపారు. ఈ నెలాఖరులోపు అన్ని మండలాల మహాసభలు పూర్తి చేసి, మే 17, 18 తేదీల్లో జిల్లా మహాసభలు జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల సదానందం, పాతూరి సుగుణమ్మ, సొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, జువారి రమేశ్, బంటు పాండు, నీల కనకయ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 12 : భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 10 గంటలకు మెగా రక్తదానం శిబిరం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్‌పర్సన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ శనివారం విలేకరులకు తెలిపారు. జిల్లాలోని యువకులు, అంబేద్కరీయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి రూ.2.50 లక్షల విరాళం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 12 : డివిజన్ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయం ఆవరణలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భక్తులు రూ. 2.50 లక్షలు విరాళం అందించారు. శనివారం డివిజన్ కేంద్రానికి చెందిన కీర్తి శేషులు పిట్టల ఐలయ్య భార్య పిట్టల కోమల తన ముగ్గురు కుమారులు పిట్టల రాము అక్షిత, పిట్టల లక్ష్మణ్ దివ్య, పిట్టల రాజేందర్ సంఘవి ఆలయ నిర్మాణానికి రూ. 2.50 లక్షలు విరాళం ప్రకటించారు. అనంతరం ఆలయ అర్చకులు కలకోట రామానుజ చార్యులుకు అందించారు. తెల్లాకుల రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కుంభం నరేందర్, విమల, పుల్లంగుల కుమారస్వామి, రమాదేవి, బాలబోయిన మొగిళి, యాదలక్ష్మి పాల్గొన్నారు.



కొండపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గాలి ప్రవీణ్

### తాటికొండ రాజయ్యతోనే

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాలి

చిల్పూరు, ఏప్రిల్ 12 : మండలంలోని కొండాపూర్‌లో ప్రతిష్ఠించిన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో ఆవిష్కరింప చేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. శనివారం కొండాపూర్‌లో నిర్వహించిన సమావేశానికి పార్టీ గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, మాజీ సర్పంచ్ లోడెం రజితారవీందర్ హాజరై మాట్లాడారు. కొండాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కలువగా విగ్రహాన్ని ఇప్పించారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో విగ్రహావిష్కరణను ఎమ్మెల్యే కడియం శ్రీహరితో చేయించాలని కాంగ్రెస్ నాయకులు యత్నిస్తున్నారని వారు విమర్శించారు. విగ్రహాన్ని ఇప్పించిన తాటికొండ రాజయ్యతోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశాల అనిల్, గూళ్ల ప్రకాశ్, గడ్డం పోచయ్య, బూర రాజు, పెసరి సురేశ్, గుగోలోత్ దేవేందర్, చొక్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి యువకుడి మృతి

కొడకండ్ల, ఏప్రిల్ 12 : ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని గిర్నితండాలో జరిగింది. ఎస్సై సీహెచ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గిర్నితండాలో ఇటుక బట్టి యాజమాని పెనుగొండ కృష్ణ ట్రాక్టర్ లోడు లెక్కింపు కోసం మొండ్రాయి గ్రామానికి చెందిన తండా వి గ్నేష్‌ను (17)ను పనిలో పెట్టుకున్నాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం మట్టి ట్రిప్పుతో వచ్చిన భూక్యా రవి ట్రాక్టర్‌ను రివర్స్ తీస్తుండగా ట్రాలీ బోల్తాపడి విఘ్నేష్‌ను ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన విఘ్నేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సీహెచ్ రాజు విలేకరులకు తెలిపారు.



విఘ్నేష్(ఫైల్)